పోలవరం బాధితులకు న్యాయం చేయాలి

3లో

Digital, tmedia.net.in

TMEDIA

11వ వార్షికోత్సవం 2016 - 2026

మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 144
సంచిక : 260
పేజీలు : 3

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

శుక్రవారం, జూన్ 05, 2026

అనుమతులు గోరంత

సింగాయకుంట లో మట్టి తరలింపు

తవ్వకాలు కొండంత

టిమీడియా, జూన్ 4, కురవి:వ్యాపారం పేరిట చేరువు మట్టి గోరంతా అనుమతులతో ఇష్టం వచ్చినట్లు తవ్వకాలు జరిపి కొండంత మట్టిని తరలించక పోతున్నారు .అనుమతులు ఇచ్చిన అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో మట్టి మాఫియా మట్టిని దోచుకుని పోతున్నారు.మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా సహజ వనరుల దోపిడీ అడ్డుఅదుపు లేకుండా సాగుతోంది. తాజాగా కురవి మండల కేంద్ర పరిధిలోని సింగాయి కుంటలో ప్రభుత్వ నియమ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి, గ్రామ పంచాయతీ అనుమతి లేకుండానే ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు జరుపుతుండటం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

అనుమతి గోరంత తవ్వింది కొండంత

సదరు గుత్తేదారుడు 600 క్యూబిక్ మీటర్లు అనుమతితో.. ఏడు ఫీట్లపైన లోతుతో సుమారు మూడు ఎకరాల పరధిలో నల్లరేగడి మట్టిని భారీ జెసిబి లతో తవ్వి భారీ కంటైనర్ల తో తరలించారు.

అనుమతులు, నిభంధనలు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువులు, కుంటలలో పూడికతీత లేదా మట్టి తవ్వకాలకు స్థానిక గ్రామ పంచాయతీ తీర్మానంతో పాటు రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్ శాఖల ముందస్తు అనుమతులు తప్పనిసరి. అలాగే నిర్దేశిత లోతు (0.90 మీటర్లు) మాత్రమే తవ్వాలి.

ఖజానాకు గండి!

ఈ అక్రమ తవ్వకాల వెనుక పెద్ద ఎత్తున వ్యాపార లావాదేవీలు నడుస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక్కడి నుండి తవ్విన మట్టిని వందలాది టిప్పర్ల ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఇటుక బట్టీలకు భారీగా తరలిస్తూ నిర్వాహకులు లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. వాణిజ్య అవసరాలకు మట్టిని తరలించేటప్పుడు అటు మైనింగ్, ఇటు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల పర్యవేక్షణ శూన్యం :

గ్రామ పంచాయతీకి కనీస సమాచారం లేకుండా, ఎటువంటి అనుమతి పత్రాలు చూపించకుండా కుంటను గుల్ల చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, మైనింగ్ విభాగం తక్షణమే స్పందించి సింగాయి కుంటలో జరిగిన అక్రమ తవ్వకాలపై క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని, నిబంధనలు ఉల్లంఘించిన నిర్వాహకులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

రైతులకి మెరుగైన సేవలు అందించాలి

జిల్లా సిఈ ఓ ఆదిత్య

టీ మీడియా, జూన్ 4 ,కూసుమంచి: రైతుల వ్యవసాయ అభివృద్ధి కోసం అవసరమైన మరిన్ని మెరుగైన సేవలు అందించాలని జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆదిత్య సూచించారు. మండల కేంద్రం కూసుమంచి లోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డి సి సి బి) నీ గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి, కల్లూరు గూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి ఏ సి ఎస్) ను సందర్శించి వారితో వేరువేరుగా సమీక్ష నిర్వహించారు. బ్యాంకు వ్యాపారం అభివృద్ధికి డిపాజిట్ ల సేకరణ, రుణాల పంపిణీ, ఖాతాదారులకి అందిస్తున్న సేవలు, నగదు లావాదేవీల గురించి ఆయన బ్యాంకు అధికారులతో సమీక్షించారు. బ్యాంకుల అభివృద్ధికి డిపాజిట్లే ప్రధాన బలమని వాటి సంఖ్య పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రధానంగా బ్యాంకుల ద్వారా అందిస్తున్న సేవలు గ్రామీణ ప్రజలని ఆకర్షించేలా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు అత్యవసర సమయములో ప్రజలు తీసుకునే గోల్డ్ లోన్స్ ఎంతో ఉపయోగకరమని,



విషయాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన పెంపొందించాలని ఆయన బ్యాంక్ అధికారులకు సూచించారు. అనంతరం కల్లూరు గూడెం పి ఏ సి ఎస్ సందర్శించి సూపర్వైజర్ కొంగర వేణు ఇన్చార్జి శేఖర్ ద్వారా పంట రుణాలు, ఎరువులు ,విత్తనములు పంపిణీ రుణాల రికవరీ ,డిపాజిట్ల సేకరణ ,సభ్యత్వ నమోదు , గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలు రైతులకు వెన్నుముక లాంటివని, వారికి అవసరమైన సేవలు సకాలంలో అందించేలా ఉండాలని సూచించారు. ప్రధానంగా రైతులకి పంట రుణాల పంపిణీ విషయము లో పారదర్శకత పాటించడం తోపాటు వారి సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. సొసైటీ వ్యాపార అభివృద్ధికి సభ్యత సంఖ్య పెంపుదల ఎంతో ముఖ్యమని, అలాగే ఆర్థిక లావాదేవీల విస్తరణ పై దృష్టి సారించాలని సూచించారు. దేశ అభివృద్ధికి ప్రధానమైన వ్యవసాయ రంగ సహకార వ్యవస్థ బలోపేతం చేసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో బాధ్యతగా పనిచేయాలని సి ఈ ఓ ఆదిత్య సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంకు మేనేజర్ మల్లెల స్రవంతి,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ సేవలను మెరుగుపరచాలి

సమీక్షలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి

టీ మీడియా, జూన్ 4, ఖమ్మం: భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సేవలను అత్యున్నత ప్రమాణాలతో అందించాలని, మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యలు లేకుండా నిరంతరాయంగా సేవలు అందేలా చూడాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం హైదరాబాద్ లోని తన నివాసంలో టెలికాం విభాగం , ఏపీఎల్ఎస్ఏ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి. భాస్కరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ జి. గణేష్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ కె.లక్ష్మణ కుమార్ మరియు బిఎస్ఎన్ఎల్ హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సి. రమణలతో ఆయన సమీక్ష నిర్వహించారు.

25 కొత్త టవర్ల ఏర్పాటు ఆవశ్యకత

ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ, ఇటీవల కేంద్ర టెలికాం కార్యదర్శిని కలిసి ఉభయ జిల్లాల్లో ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో కనెక్టివిటీ సమస్యను అధిగమించడానికి 25 నూతన టవర్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు గుర్తు చేశారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలు, సరిహద్దు గ్రామాల్లో ఫోన్, ఇంటర్నెట్ సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నెట్‌వర్క్ సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలను గుర్తించి, సత్వరం చర్యలు తీసుకోవాలని ఎంపీ ఆదేశించారు. ఈ సమావేశంలో అధికారులు టవర్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రస్తుత స్థితిగతులు, సాంకేతిక అంశాలను ఎంపీకి వివరించారు.

పట్టపగలు బంగారం వెండి నగదు చోరి

టీ మీడియా, జనవరి 4, కామేపల్లి: మండలం లోని రుక్కితండ గ్రామంలో బానోత్ దాని య నివాసంలో గుర్తు తెలియని దొంగలు గురువారం ఉదయం 10 గంట సమయంలో 50గ్రాముల బంగారం, 10 గ్రాములువెండి,5వేలరూపాయాల నగదు అపహరించినట్లు బాధితుడు ధానియా కామేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు .వెంటనే క్లూస్ టీం ను రప్పించి వేలిముద్రలు, పాద ముద్రలు సేకరించారు. దొంగలను త్వరలో పట్టుకుంటామని సొమ్మును రికవరీ చేస్తామని ఎస్సై విలేకరులకు తెలిపారు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

-రహదారికి గోపాల్ రెడ్డి శంకుస్థాపన

టీ మీడియా, జూన్ 4, కామేపల్లి: రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. ఎంతోకాలం నుండి మండలంలోని గోవింద్రాల గ్రామానికి చెందిన రైతులు మంగళ తండ నుండి బుగ్గ వాగు లిఫ్ట్ వరకు తమ పంట పొలాలకు వెళ్లాలంటే సరైన రహదారి సౌకర్యంలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గ్రామపంచాయతీ పాలకవర్గం సమస్యను గుర్తించి గురువారం మంగళి తండ నుండి బుగ్గ వాగు లిఫ్ట్ వరకు ఫార్మేషన్ రహదారి నిర్మించడానికి గ్రామపంచాయతీ సాధారణ నిధులను కేటాయించింది.రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫార్మేషన్ రహదారి నిర్మాణంతో ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరనున్నాయని అన్నారు. రైతులకు ఏ కష్టం వచ్చినా ఇందిరమ్మ ప్రభుత్వం అండగా నిలుస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గోవింద్రాల సర్పంచ్ బానోత్ కమలా దేవయ్య, ఉప సర్పంచ్ ఆలోత్ తార– శివ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలోత్ లక్ష్మ, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు బానోత్ బద్రి– లాల, లకావత్ సునీత – లక్ష్మీనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ ,కాంగ్రెస్ నాయకులు హట్కర్ రాంబాబు, ఆలోత్ మోహన్, లాకావత్ వీరన్న, ప్రేమ్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ తో వ్యక్తి మృతి

టీ మీడియా, జూన్ 4,దమ్మపేట:దమ్మపేట మండల పరిధిలోని జమేధర బంజర గ్రామానికి చెందినసున్నం భద్రయ్య వయసు 52 సంవత్సరాలు వడదెబ్బతో మృతి చెందారు.రెండు రోజుల నుండి నీరసం, తీవ్ర విరేచనాలతో బాధపడుతూ ఈరోజు ఉదయం తెల్లవారు జామున అకస్మాత్తుగా మరణించడంతో కుటుంబ సభ్యులలో, గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. వారికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.

ప్రాథమిక పాఠశాల బడిబాట

టిమీడియా, జూన్4,కురవి: మండలంలోని బలపాల ప్రాథమిక పాఠశాలను ప్రభుత్వం 2026–27 విద్యా సంవత్సరానికి ప్రీ ప్రైమరీ పాఠశాలగా ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు తేలు కుంట్ల సునీత అధ్యక్షతన, పూర్వ విద్యార్థి నెల్లూరు శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని హిత సాధకుల సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ పిల్లల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు శ్రీనివాసులు, అడ్డగడ్డ బుచ్చి రామయ్య, బత్తుల రామకృష్ణ, కన్నోజు నాగేశ్వరరావు, కన్నోజు నవీన్, గుంతెటి శ్రీనివాస్, మంగీలాల్ గార్లు, ఉపాధ్యాయులు మమత, జ్యోతి, రామారావు, వెంపటి సీతారాములు పాల్గొన్నారు.

ప్రైవేట్ బడులు వద్దు..

-ప్రభుత్వ బడులే ముద్ద

టిమీడియా, జూన్4 ,కురవి:మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామంలో గురువారం "మన ఊరు -- మనబడి" బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్, ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు సురేష్, సర్పంచ్ కమ్లి పూల్యా, గ్రామ పెద్దలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం నాణ్యమైన విద్యకు కేంద్రాలుగా మారాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, అల్పాహారం, రాగిజావ, డిజిటల్ విద్య, ఇంగ్లీష్ మీడియం బోధన వంటి సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రతి బడీఈడు పిల్లవాడు తప్పనిసరిగా పాఠశాలలో చేరి విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయు రాలు విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నాయని తెలిపారు. పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, పరిశుభ్రమైన వాతావరణం, తాగునీటి సదుపాయం, గ్రంథాలయం, క్రీడా సామగ్రి, డిజిటల్ తరగతులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివించేందుకు అప్పులు చేయాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య పూర్తిగా ఉచితంగా లభిస్తోందన్నారు. ఉపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే బలమైన పునాది అని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలోని ప్రతి బడీఈడు పిల్లవాడు పాఠశాలలో చేరేలా తల్లిదండ్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ విద్య ప్రాముఖ్యతపై నినాదాలు చేశారు. కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో ప్రభుత్వ విద్య పట్ల మరింత అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తండవాసులు తదితరులు పాల్గొన్నారు. **"బడీఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలి ప్రభుత్వ బడుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలి" అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.**

పంచాయతీ ఎన్ఓసీ లేకుండా చెరువుల మట్టి తరలింపు

-సర్పంచ్ చింతమల్ల ప్రవీణ్

టిమీడియా కురవి, జూన్ 4: కురవి :మండలంలోమోదుగులవాడెం గ్రామ పరిధిలోని పొట్లపాటి చెరువు నుండి గ్రీన్ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం మట్టి తరలింపు గ్రామపంచాయతీ ఎన్ఓసీ లేకుండా జరుగుతుందని గ్రామ సర్పంచ్ ప్రవీణ్ ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తెలంగాణ ప్రభుత్వం ఇరిగేషన్ ఉ క్యాడ్ శాఖ పొట్లపాటి చెరువు నుండి 2వేల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వి తరలించేందుకు మాత్రమే అనుమతి ఇచ్చింది. కానీ అనుమతులకు మించి పెద్ద ఎత్తున తవ్వకాలు జరిపి మట్టిని తరలించుకుపోయారు" అని ఆరోపించారు.గ్రామపంచాయతీ అనుమతులు, ఎన్ఓసీ లేకుండానే ఈ పనులు చేపట్టారు. అంతేకాకుండా చెరువులో మూడు మీటర్ల కంటే ఎక్కువ లోతులో తవ్వకాలు నిర్వహించడం వల్ల అడుగుభాగంలో మోరము (గ్రావెల్ పొర) బయటపడింది. దీని కారణంగా భవిష్యత్తులో చెరువులో నీరు నిల్వ ఉండే సామర్థ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది" అని ఆయన అన్నారు.చెరువు నీటి నిల్వ సామర్థ్యం తగ్గితే రైతులకు సాగునీటి సమస్యలు తలెత్తడంతో పాటు భూగర్భ జలాలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుంది. ప్రజల అవసరాల కోసం ఉన్న చెరువులను ఇలాంటి విధంగా దెబ్బతీయడం సరైంది కాదు" అని పేర్కొన్నారు.సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, అనుమతుల ఉల్లంఘన జరిగిందా లేదా అన్న విషయాన్ని నిర్ధారించాలి. అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు చెరువును పునరుద్ధరించే చర్యలు చేపట్టాలి" అని సర్పంచ్ ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఈ ఘటనపై గ్రామ ప్రజల్లో ఆందోళన నెలకొనగా, అధికారులు స్పందించి పూర్తి వివరాలు వెల్లడించాలని వారు కోరుతున్నారు.

సీసీ రోడ్ల శంకుస్థాపన

టిమీడియా జూన్ 4,కురవి : గురువారం డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ సహాయ సహకారాలతో ఈ జి ఎఫ్ ఫండ్ ఐదు లక్షల రోడ్డు పనులను కురవి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బాదావత్.లక్ష్మి రాజు నాయక్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి అవిరె.మోహన్ రావు లు14 వ వార్డులో ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో 14వ వార్డు సభ్యులు అవిరె.సంధ్య దామోదర్, ఆమెడ.మల్లికార్జున్, దడిగల.స్వప్న, బోడ. భారతి శీను కాలనీవాసులు బుడమ.అశోక్ ,కన్నెబోయిన. వెంకటలక్ష్మి గ్రామస్తులు కర్ణం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

టీ మీడియా ,జూన్ 4, ఖమ్మం :మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి ఐయన్ టీ యు సి రాష్ట్ర మిషన్ భగీరథ అధ్యక్షులు తలారి రాములు ఆధ్వర్యంలో ఐ య న్ టీ యు సి నగర అధ్యక్షులు నరేష్ మోహన్ నాయుడు అధ్యక్షతన స్థానిక మిషన్ భగీరథ సి సి గారి ఆఫీసులో జరిగిన ధర్నా కార్యక్రమంలో కార్మికుల సమస్యలపై మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్పొరేషన్ ద్వారా నే జీతాలను అందించాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి పెండింగ్లో ఉన్న జీతాలను ఇప్పించాలని ఏజెన్సీ లను రద్దు చేయాలని వారికి నేత భర్తల కాంట్రాక్టు ద్వారా అధికారులు కమిషన్ లు పొంది కేవలం సగటు మనిషి కి కల్పించాల్సిన వేతనాలను కూడా విస్మరిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని కార్మికులు వాపోయారు .ప్రజా ప్రభుత్వంలో వారికి న్యాయం జరిగేలా ఐ య న్ టీ యు సి జిల్లా మరియు రాష్ట్ర నాయకత్వం అడుగులు వేస్తుందని త్వరలోనే మంత్రి సీతక్క ని కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరాలని నిర్ణయించారు .ఈకార్యక్రమంలో జిల్లా మిషన్ భగీరథ అధ్యక్షులు వేల్పుల అనంత రాములు , ప్రధాన కార్యదర్శి అనుబోతు బాలకృష్ణవర్కింగ్ ప్రెసిడెంట్ మధు సుధాన్ రెడ్డి, నగర ఉపాధ్యక్షులు సిద్దాల నగేష్ బొడ్ల నర్సింహారావు , కూతురు నాగేశ్వరరావు , జంగా నరసింహారావు , ఖాజా, రాజబాబు, ప్రసాద్ కారుమంచి , బమ్మ నరసింహారావు , ఏదునూరి సురేష్ , తాళ్లూరి నవీన్ , తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

టిమీడియా, జూన్4 , ముదిగొండ:మండల పరిదిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ అజ్గర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లెపొంగు రమేష్ చేతుల మీదుగా గురువారం లబ్ధిదారురాలు చెరుకూరి మల్లమ్మకు రూ.37,500/– అందజేశారు. ఈ సందర్భంగా అజ్గర్ మాట్లాడుతూ, అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడమే సీఎం రిలీఫ్ ఫండ్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు పోతురాజు పురుషోత్తం యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకూరి నాగేశ్వరరావు, కొట్టే శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

బాసర ట్రిపుల్ ఐటికి కురవి పాఠశాల విద్యార్థి ఎంపిక

టిమీడియా ,జూన్4 ,కురవి :మహబూబాబాద్ జిల్లా కురవి ప్రభత్వ ఉన్నత పాఠశాలలో చదివిన కల్లా శృతి కృష్ణ అనే విద్యార్థి బాసర ట్రిపుల్ ఐటీ లో ప్రవేశానికి ఎంపికయ్యాడు.10వ తరగతిలో ఎస్ఎస్సీ పరీక్షల్లో 564 మార్కులు సాధించాడు.మండల టాపర్గా నిలిచి ట్రిపుల్ ఐటీలో ప్రవేశం పొందాడు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ మీర్, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

పరిష్కారం చూపని గ్రామ సభలు ఎందుకు?

-కార్పొరేటర్ మునిగడప పద్మ

టిమీడియా ,జూన్4 ,రుద్రంపూర్ : ప్రజా సమస్యల పరిష్కార మార్గంగా గ్రామ సభలు ఉండాలని, పరిష్కార మార్గం చూపని గ్రామ సభలు ఎందుకని 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ అధికారులను ప్రశ్నించారు. 99 రోజుల ప్రజా పాలన –ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆమె మాట్లాడుతూ గత గ్రామ సభలో తీసుకున్న సమస్యలకు సంబంధించి ఎంత వరకు పరిష్కారం చూపారో ప్రజలకు తెలుపాలని ఆమె అధికారులను ప్రశ్నించారు. గత ప్రజా పాలన గ్రామ సభలో సామాజిక పింఛన్లు సంబంధించిన అప్లికేషన్లు స్వీకరించారని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున కొత్త పెన్షన్ల పంపిణీ జరుగుతుందని ప్రజలు ఎదురు చూశారని, ఎందుకు పెన్షన్ల పంపిణీ చేయలేదో ప్రజలకు వివరించాలని ఆమె అధికారులను కోరారు. అలాగే ఇందిరమ్మ గృహ పథకం రామవారానికి వర్తింప చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆమె విమర్శించారు.తెలంగాణ ప్రభుత్వ అప్పులురామవరం ప్రాంత ప్రజలకు సొంత స్థలం ఉంది అర్హత కలిగిన వారందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. డివిజన్ వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కూడా శానిటేషన్ పట్ల శ్రద్ధ తీసుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా రామవరంలో ఇంకుడు గుంటలు కూడా ప్రజలు సహకరించవలసినటువంటి అవసరం ఉందని ప్రజలకు తెలిపారు. టూ టౌన్ ఎస్ఐ రాజు మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలు, అసాంఘిక కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం వార్డ్ స్పెషల్ ఆఫీసర్ రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రావాల్సిన పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలను ప్రజలకు చేరవేడంలో ప్రభుత్వ ఉత్తర్వుల అనుసరించి అర్హులైన పేద వారందరికీ సహాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శివరాం, రామయ్య, జవాన్ లక్ష్మణ్, ఆర్పీలు జానకి, కవిత, ఏఎన్ఎం కవిత, తార, ప్రజలు పాల్గొన్నారు.

మహిళల పక్షాన చారిత్రిక పోరాటాలు

ఏపూరి లతాదేవి

టిమీడియా ,జూన్4 ,ఖమ్మం : మహిళల పక్షాన భారతదేశంలో చారిత్రిక పోరాటాలను నిర్వర్తించిన ఘనత భారత మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఎడబ్ల్యూ)కు దక్కుతుందని భారత మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి తెలిపారు. దశాబ్దాల పోరాట చరిత్రలో అనేక పోరాట విజయాలను మహిళా సమాఖ్య సాధించిందని ఆమె తెలిపారు. మహిళా సమాఖ్య 72వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మహిళా సమాఖ్య పతాకాన్ని ఏపూరి లతాదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా –అధ్యక్షురాలు బత్తినేని నీరజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏపూరి లతాదేవి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు –గడిచిన మహిళలు ఇంకా వివక్షను ఎదుర్కొంటునే ఉన్నారన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో ముందు వరుసలో ఉండి పని చేస్తున్నా వివక్ష పోవడం లేదన్నారు. చట్టాలు అక్రమార్కులకు, కామాంధులకు చుట్టాలుగా మారుతున్నాయని లతాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. భారత మహిళా సమాఖ్య అనేక చారిత్రిక పోరాటాలను నిర్వహించిందని ప్రస్తుతం మహిళలు అనుభవిస్తున్న చట్టాల వెనుక మహిళా –సమాఖ్య పోరాటాలు దాగి ఉన్నాయన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతున్నామని కానీ

డిలిమిటేషన్ తో ముడిపెట్టి మహిళా –రిజర్వేషన్ బిల్లును అడ్డుకుంటున్నారని లతాదేవి ఆరోపించారు. మహిళల చట్టాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని, వివిధ కేసులకు –సంబంధించి ఫాస్ట్రాక్ కోర్టుల ద్వారా తక్షణ న్యాయం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని లతాదేవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు పోటు కళావతి, జిల్లా బాధ్యులు జమ్ముల లక్ష్మి, మందడపు రాణి, దండి రాజేశ్వరి, ఓరుగంటి ప్రమీల, భవాని, సృజన, కృష్ణవేణి, సౌజన్య, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

గుట్టకిందిగుంపులో అభివృద్ధి జోరు..

15 వేల మెట్రిక్ టన్నుల గోదాం, సీసీ రోడ్ల పనులకు శ్రీకారం

టీ మీడియా,జూన్04,సింగరేణి(కారేపల్లి):వైరా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో సింగరేణి మండలం గుట్టకిందిగుంపు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,సూడా చైర్మన్ పూవాళ్ల దుర్గాప్రసాద్తో కలిసి గ్రామంలో 15 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించనున్న ఆధునిక గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గోదాం నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు.గోదాం అందుబాటులోకి వస్తే రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు.అనంతరం గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.వైరా నియోజకవర్గంలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రహదారులు,గోదాములు, తాగునీరు,పారిశుద్ధ్య సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి పనిని దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సింగరేణి తహసీల్దార్ ఓరుగంటి

వెంకటేశ్వర్లు,ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్రరావు, స్థలదాత పట్టాభిరామారావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల,అడ్డగోడ ఐలయ్య, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్, సింగరేణి సర్పంచ్ మేదరీ వీర ప్రతాప్ (టోనీ), సర్పంచ్ లు ఉండం రాఘవులు, హీరాలాల్, దండు ప్రవీణ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం బాధితులకు న్యాయం చేయాలి

ప్రభావిత గ్రామాల రక్షణకు చర్యలు చేపట్టాలి
పీపీఏ బృందాన్ని కలిసి చర్చించిన ఎమ్మెల్యేలు

టిమీడియా ,జూన్4 ,బూర్గంపహాడ్: పోలవరం బ్యాక్ వాటర్ బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని, ప్రభావిత గ్రామాల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని పినపాక, భద్రాచలం ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు అన్నారు. ఈ మేరు గురువారం వేర్వేరుగా పీపీఏ (పోలవరం ప్రాజెక్టు అథారిటీ బృందం)ను కలిసి చర్చించారు. తొలుత పాయం పీపీఏ సీఈఓ సంజీవ్ నందన్ సహార్ను కలిసి పోలవరం బ్యాక్ వాటర్ వల్ల పినపాక నియోజకవర్గంలో అశ్వాపురం, బూర్గంపహాడ్ ప్రాంతాల్లో ముంపు పరిస్థితులను వివరించి వారికి న్యాయం చేయాలని కోరారు. గ్రామాల్లో వ్యవసాయ భూములు, ప్రజల జీవనోపాధి, మౌలిక సదుపాయాలకు ఏర్పడుతున్న ముప్పుపై తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. బూర్గంపహాడ్, అశ్వాపురం మండలాలతో పాటు నాగినేనిప్రోలు రెడ్డిపాలెం తదితర గ్రామాలు పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావంతో తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్నాయని అధికారిక అంచనాల కంటే వాస్తవ పరిస్థితుల్లో మరింత విస్తీర్ణంలో వ్యవసాయ భూములు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని, ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వందల కుటుంబాలు నిర్వాసితులయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అశ్వాపురం హెవీ వాటర్ ప్లాంట్ భద్రతకు కూడా భవిష్యత్లో వరదముప్పు వాటిల్లే అవకాశం ఉందని పీపీఏ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభావిత ప్రాంతాల్లో సమగ్ర శాస్త్రీయ బ్యాక్ వాటర్ సర్వే నిర్వహించి పునరావాస, పునఃనిర్మాణ ప్యాకేజీ ప్రకటన చేయడం, భూములు కోల్పోయే రైతులకు న్యాయపరమైన పరిహారం, ఉపనదులపై బ్యాక్ వాటర్ ప్రభావ అధ్యయనం చేపట్టడం, శాశ్వత వరద నియంత్రణ చర్యలు అమలుచేయడం, రక్షణ కరకట్టలు, ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్స్ నిర్మించడం వంటి డిమాండ్లతో వినతిపత్రం అందజేశారు.

అనంతరం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పీపీఏ సీఈవోను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం పోలవరం ముంపు ప్రభావిత ప్రాంతాల సర్వేకు సంబంధించిన అంశాలపై చర్చించారు. పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలంలో ముప్పు వాటిల్లే పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయని.. సర్వేను పారదర్శకంగా నిర్వహించి ముంపు ప్రాంతాల్లో ఏ మేరకు ప్రభావం ఉంటుంది... ఎలాంటి చర్యలు చేపట్టాలో కేంద్రానికి నివేదిక ద్వారా వివరించాలని కోరారు. ముంపు ప్రాంతాల బాధితులకు మెరుగైన పరిహారం, ప్యాకేజీ ఇవ్వడంతో పాటు శాశ్వత రక్షణ చర్యలు తీసుకోవాలని, అలాగే భద్రాచలం వద్ద కరకట్ట నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ కిషోర్నాయక్, ఐఎన్టీయూసీ నాయకులు మారం వెంకటేశ్వరరెడ్డి, వేజ్బార్డు మెంబర్ యారం పిచ్చిరెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, భజన ప్రసాద్, ఎడమకంటి సుధాకర్ రెడ్డి, వారాల వేణు, ఇంగువ రమేష్, చంటి, ఐఎన్టీయూసీ యూత్ జిల్లా అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, భద్రాచలం నాయకులు భీమవరపు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

అఖిలపక్షం ఆధ్వర్యంలో పీపీఏకు వినతిపత్రం

బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు ఆధ్వర్యంలో అఖిలపక్షం నాయకులు పోలవరం ప్రాజెక్టు అథారిటీ బృందం అధికారులను సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్లో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. పోలవరం ఎత్తు పెంపుతో బూర్గంపహాడ్ గ్రామానికి పొంచి ఉన్న ముప్పుపై పోలవరం అథారిటీ అధికారులకు వివరించారు. దీనికి స్పందించిన అధికారులు ముంపునకు గురయ్యే గ్రామాల్లో సమగ్ర సర్వే నిర్వహిస్తామని... సర్వే ద్వారా ముంపునకు గురయ్యే గ్రామాలను గుర్తించి కేంద్రానికి నివేదిక సమర్పించడంతో పాటు ముంపు ప్రాంతాల్లో రక్షణ చర్యలపై కూడా నివేదికలో పొందుపర్చనున్నట్లు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో వార్డుసభ్యులు భజన పెదనాగం, తోకల శ్రీనివాస్, అఖిలపక్షం నాయకులు లక్కోజి విష్ణువర్ధన్, కేవీ.రమణ, కైపు శ్రీనివాసరెడ్డి, గుద్దేటి ప్రవీణ్, వీవీబీ. చారి, అశీక్, దన్సీరామ్, పున్నంచంద్, హరినాథ్, గూడూరు వెంకన్న, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, మున్నా ఉన్నారు.

శాస్త్రీయ పద్ధతి సాగుతో చేపలు అధిక దిగుబడి

డిఎఫ్ఓ నాగులు నాయక్

టీ మీడియా, జూన్ 4, కూసుమంచి:మెలుకువలు పాటిస్తూ శాస్త్రీయ పద్ధతిలో చేపలు సాగు చేస్తే అధిక దిగుబడి సాధించ వచ్చని సూర్యాపేట జిల్లా మత్స్య అభివృద్ధి అధికారి బానోతు నాగులు నాయక్ అన్నారు. పాలేరు మత్స్య పరిశోధన కేంద్రం లో మత్స్యకారులకు జలాశయం లో చేపల పెంపకం యాజమాన్య పద్ధతులు పై 3 రోజులపాటు జరుగునున్న శిక్షణను ఆయన తొలి రోజు గురువారం ప్రారంభించి ముఖ్యఅతిథిగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గెలవనురులు మెరుగ్గాని ఉన్నందున రైతులు మత్స్యకారులు వినియోగించుకొని చేపల సాగుతో ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆయన సూచించారు. చేపల సాగు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో అందిస్తున్న రుణాలను రైతులు మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పాలేరు మత్స్య పరిశోధన కేంద్రం సీనియర్ మత్స్య శాస్త్రవేత్త అధిపతి శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ తమ కేంద్రం ద్వారా ఇప్పటికే 4 వేల మందికి పైగా శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. శిక్షణలోని విషయాలన్నింటినీ మత్స్యకారులు సహచరులు బంధుమిత్రులకు తెలియపరచి చేపల సాగు కు ముందుండాలని ఆయన కోరారు. మత్స్య శాస్త్రవేత్త బి రవీందర్ మాట్లాడుతూ చేపల సాగు దేశ రాష్ట్రంలో చేపల సాగు స్థితిగతులపై సవివరంగా చెప్పారు. యంగ్ ప్రొఫెషనల్ కుమారి బానోతు దివ్య మాట్లాడుతూ మంచినీటి జలాశయాల్లో సాగు చేయు చేప రకాలు, వాటి పెంపుదల, అధిక ఆదాయం పొందు విధానం తదితర వాటి గురించి క్లుప్తంగా చెప్పారు. ములుగు వరంగల్ ఆదిలాబాద్ కొత్తగూడెం ఖమ్మం హనుమకొండ పెద్దపల్లి నల్లగొండ సూర్యాపేట తదితర జిల్లాలనుంచి మొత్తం 25 మంది శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.